# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- ప్యాకేజీల కోసం పార్టీ మారిన వారితో నష్టమేమీ లేదు
- ప్రజలకు ఐదేండ్లు సేవకుడిగా పనిచేస్తా
- చిరు వ్యాపారులకు షాపులు నిర్మిస్తా
- భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి
- భూపాలపల్లి 20, 22 వార్డుల నాయకులతో ఆత్మీయ సమ్మేళనం



భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి ప్రచార ఖర్చులకు రూ.5,016 విరాళాన్ని అందజేస్తున్న 22వ వార్డు ప్రజలు

కృష్ణకాలనీ, అక్టోబర్ 25: స్వలాభం కోసం కొందరు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్ పార్టీకి నష్టమేమీ లేదని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ 20, 22 వార్డుల పార్టీ నాయకులతో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ వేగంగా నడిచే రైలు అని, ఇందులో ఎక్కితే అభివృద్ధి, సంక్షేమం వేగంగా పరుగెడుతుందని, కొందరు స్వలాభ ప్యాకేజీల కోసం బీఆర్ఎస్ పార్టీని వీడి ఆగిపోయిన కాంగ్రెస్ రైలు ఎక్కారని, వారు పశ్చాత్తాప పడే రోజులు అతి త్వరలోనే రానున్నాయని విమర్శించారు. ఒక్కరిద్దరు పార్టీ మారితే బీఆర్ఎస్ పార్టీకి నష్టమేని కాదని, మరో పది మంది నాయకులను తయారు చేసే శక్తి బీఆర్ఎస్‌కు ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత భూపాలపల్లి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అతి వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. గతంలో చదువుకోవడానికి పాఠశాల లేని భూపాలపల్లికి నేడు గురుకుల డిగ్రీ కళాశాల, బస్ డిపో, మెడికల్ కాలేజీ తీసుకువచ్చి, ఎవరూ ఊహించని స్థాయిలో అభివృద్ధి చేసినట్లు వివరించారు. నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నట్లు పేర్కొన్నారు. చిరు వ్యాపారులకు కొత్త షాపులను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలు నెలరోజులు బీఆర్ఎస్ గెలుపు కోసం పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను వివరించి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీతో పొందిన మేలు మరిచి, ఇతర పార్టీలోకి వెళ్లిన నాయకులు తప్పును తెలుసుకొని తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వస్తే స్వాగతిస్తామన్నారు. కాగా, ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం భూపాలపల్లి 22వ వార్డు ప్రజలు, మహిళలు బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి రూ.5,016 విరాళం అందజేశారు. పార్టీ మారిన కౌన్సిలర్ ముంజాల రవీందర్ గౌడ్‌తో తమకు సంబంధం లేదని, తాము ఎమ్మెల్యే గండ్ర వెంటే ఉంటామని వార్డు ప్రజలు చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గండ్ర హరీశ్‌రెడ్డి, కౌన్సిలర్లు సజ్జనపు స్వామి, మేకల రజితా మల్లేశ్, శిరుప అనిల్, ముంజంపెల్లి మురళీధర్, ఆకుదారి మమతా రాయమల్లు, ధార పూలమ్మ, రాంపూర్ సర్పంచ్ తాటి వెంకన్న, బీఆర్ఎస్ రూరల్ అధ్యక్షుడు రాజీరెడ్డి, మాజీ ఎంపీపీ శేషాల స్వాతి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు బీబీ చారి, పైడిపల్లి రమేశ్, పిల్లలమర్రి నారాయణ, గడ్డం కుమార్‌రెడ్డి, బుర్ర సదానందం, కుమారస్వామి, కటుకోజ్వుల రాజు, లట్ట రాజబాబు, బండారి రవి, సింగనవేణి చిరంజీవి, రడపాక రమేశ్, మల్లారెడ్డి, గడ్డం రాజు, బుర్ర మనోజ్ కుమార్, బుర్ర రాజు, ఆనందరావు, చంద్రమౌళి, రాంరెడ్డి, వైద్య వేణు, తిరుపతి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి..

ఏటూరునాగారం, అక్టోబర్ 25: మండల కేంద్రంలోని భూటారం, మానసపల్లిలో బుధవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు వంద మందికి పైగా బీఆర్ఎస్‌లో చేరారు. ఆ పార్టీ గ్రామ కమిటీ, మండల కమిటీల అధ్యక్షులు ఖాజాపాషా, సునీల్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీలో యాలం సమ్మయ్య, మంకిడి రాజు, కుడుముల సమ్మక్క, చందా రమణ, నాగరాజు, సత్యం, సమలత, సుమాంజలి, సావిత్రి, నర్సయ్య, ముత్తయ్య, తదితరులు కండుబా కప్పుకున్నారు. పార్టీ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు మహేశ్, కుమ్మరి చంద్రబాబు, మాజీ ఎంపీపీ కోనేరు నగేశ్, వలిబాబా, ఎంపీటీసీ కోట నర్సింహులు, కాళ్ల రామకృష్ణ, ఖలీల్, బెడిక రమేశ్, ఈసం స్వరూప, బాస పుల్లయ్య, చిప్ప నాగరాజు, దడిగల లక్ష్మణ్, ముస్తాఫా, వావిలాల ముత్తయ్య, మెరుగు వెంకటేశ్వర్లు, బాబా, సత్యం, కన్నయ్య, చొక్కారావు పాల్గొన్నారు.

### రజక సంఘం నాయకుడి చేరిక

మంగపేట: మండలంలోని బోరునర్సాపురం పీఏసీఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్ ఆధ్వర్యంలో రజక సంఘం నాయకుడు నూతిలకంటి శంకర్ బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆయనకు గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, రైతుబంధు జిల్లా సభ్యుడు పచ్చా శేషగిరావు, మాజీ జడ్పీటీసీ సిద్దంశెట్టి వైకుంఠం, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, ఆలీబాబా, మైనార్టీ మండల అధ్యక్షుడు అఫ్జల్, యర్రంశెట్టి రామకృష్ణ, అయూబ్, అన్వర్, పద్మారావు, భాస్కర్‌రావు, వెంకటేశ్, కోట నర్సింహులు, బాస పుల్లయ్య, చిప్ప నర్సయ్య, దాడిగల లక్ష్మణ్, ఖలీల్, ప్రవీణ్, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న లక్ష్మీనర్సింహారావు

# ప్రజా సంక్షేమమే లక్ష్యం

- మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు
- బీఆర్ఎస్‌లో పెద్ద సంఖ్యలో చేరికలు

కాటారం, అక్టోబర్ 25: సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలోని పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లోకి వలస వస్తున్నారని జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. మంగళవారం రాత్రి మంథనిలోని రాజగృహాలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు స్వగ్రామమైన ధన్వాడ మాజీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వెంకటరమణ, ఉపసర్పంచ్ జంగిలి రజిత రమేశ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పుట్ట మధు గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయంటే ఆ ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. నాయకులు భూపెల్లి రాజు, కిరణ్ గౌడ్, కుమ్మరి అశోక్, బోడ ఏడుకొండలు, తిరుపతి పాల్గొన్నారు.

### మళ్లీ సీఎం కేసీఆరే..

మంథని: ముచ్చటగా మూడోసారి సీఎం కేసీఆరేనని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు. ముత్తారం, కమాన్‌పూర్‌లో ఆయా మండలాల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలను బుధవారం వేర్వేరుగా జరగ్గా ఆయన హాజరై మాట్లాడారు. కమాన్‌పూర్‌లో బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఈద శంకర్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్‌కు ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని ఆరోపించారు. తప్పుడు సర్వేలతో విష ప్రచారానికి తెరలేపుతున్నారని మండిపడ్డారు. గ్యారెంటీ లేని ఆరు పథకాలు, అబద్ధపు మాటలు.. మద్యం బాటిళ్లు, డబ్బు సంచులతో ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తున్నదని విరుచుకుపడ్డారు. మంథని ఎమ్మెల్యే తన వద్ద డబ్బులు లేవంటూనే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటనలో విచ్చలవిడిగా డబ్బును ఖర్చు చేశారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. తనను ప్రజలు ఓటు ద్వారా ఆశీర్వదిస్తే మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు.

### బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

మంథని రాజగృహాలో దుబ్బపల్లెకు చెందిన వార్డు మెంబర్ గడ్డం రమేశ్, కాటారం, మహాముత్తారం, మహదేవపూర్ మండలాలకు చెందిన 100 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పుట్ట మధూకర్ గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఎన్నికల్లో ప్రజలు తనను ఓటు ద్వారా ఆశీర్వదిస్తే బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోతోపాటు తన సొంత మ్యానిఫెస్టోను కూడా వంద శాతం అమలు చేస్తానని ఆయన చెప్పారు. యువత పల్లెపల్లెకు వెళ్లి ప్రజలను చైతన్యం చేసి బీఆర్ఎస్‌కు ఓటు వేయించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్‌కు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.



కాటారం కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంథని జడ్పీ చైర్మన్ పుట్ట మధు

# సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తా

- ములుగు జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి
- కొత్తగూడలో లంబాడీల ఆత్మీయ సమ్మేళనం
- హాజరైన మాజీ ఎంపీ సీతారాంనాయక్

కొత్తగూడ, అక్టోబర్ 25: నాడు అరణ్యంలో తన తల్లి దండ్రులు విప్లవ ఉద్యమంలో ప్రజలకు బాసటగా నిలిచి తనకు జన్మనిస్తే, నేడు రాజకీయంగా సీఎం కేసీఆర్ పునర్జన్మనిచ్చి ప్రజలకు సేవచేసే అదృష్టాన్ని కల్పించారని ములుగు జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండల కేంద్రంలో లంబాడీల ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడుతూ తాను సర్పంచ్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి వరకు వచ్చానంటే కేసీఆర్ పుణ్యమే అని చెప్పారు. తనకు సొంత ఇల్లు కూడా లేదని, నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ పక్కా ఇండ్లు నిర్మించాకే తాను ఇల్లు నిర్మించుకుంటానని చెప్పారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని, కొందరిలా మాయమాటలు చెప్పి పోయే వ్యక్తిని కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పదేండ్లలో అభివృద్ధి జరిగిందని, ములుగు జిల్లాగా ప్రకటించడంతోపాటు ఏటూర్‌నాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేయడం, ఫైర్ స్టేషన్‌ను మంజూరు చేశారని వివరించారు. తండాలను, గిరిజన గూడేలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారని తెలిపారు. తనను గెలిపిస్తే ములుగు నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలను కలుపుకొనిపోతానని పేర్కొన్నారు. మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్ మాట్లాడుతూ గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, మూడోసారి సీఎంగా కేసీఆర్‌నే గెలిపించాలని అన్నారు. ఎన్నికల్లో బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గంగారం, కొత్తగూడ మండలాల నుంచి గిరిజనులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, జిల్లా నాయకులు అజ్మీరా ధర్మసింగ్, భూక్య దేవ్‌సింగ్, రైతుబంధు సమితి చైర్మన్ భూక్య సంతోశ్, పీఏసీఎస్ డైరెక్టర్ భూక్య సురేశ్, సర్పంచ్‌లు బానోత్ రమేశ్, అజ్మీరా రజితా రమేశ్, మంగమ్మ, రవి, సుగుణ, బాలకృష్ణ పాల్గొన్నారు.



గాంధీనగర్‌లో గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన నాయకులతో బడే నాగజ్యోతి

### బడే నాగజ్యోతి ప్రచారం

జడ్పీ చైర్‌పర్సన్ ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, బడే నాగజ్యోతి మండలంలోని గుండంపల్లి, ఎంచగూడెం, మొండ్రాయిగూడెం, ఓటాయి, సాదిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో బుధవారం పర్యటించారు. ఓటర్లను కలిసి తనను గెలిపిస్తే అభివృద్ధికి కృషి చేస్తానంటూ ప్రచారం చేశారు. గ్రామాల్లో ఆమె ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో గిరిజనేతరుల భూములకు కూడా హక్కులు కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కాగా, మండలంలోని గాంధీనగర్‌కు చెందిన 25 కుటుంబాలు, వంద మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నుంచి బడే నాగజ్యోతి, తెలంగాణ రెడ్‌కో చైర్మన్ వై.సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో రిటైర్డ్ టీచర్ సిద్దబోయిన లక్ష్మీనారాయణ, రమ, చక్రపాణి, శ్రీలత, విజయ్‌కుమార్, సారంగపాణి, మల్లెల అనూష, వేంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ, మండల ఉపాధ్యక్షుడు కంది అనిల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గట్టిబాబు, రవి, రామ్మోహన్ పాల్గొన్నారు.